# శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీలో ఘనంగా మేడే వేడుకలు

**పెన్ పవర్ కారంపూడి మే 1**

అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం వేడుకలను కారంపూడి పట్టణ శివారులోని శ్రీ చక్ర సిమెంట్ కర్మాగారంలో గురువారం అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ముందుగా మేడే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీ చక్ర సిమెంట్ యాజమాన్యం వారు మాట్లాడుతూ ఎంతోమంది మహానీయులు రక్తాన్ని చిందించిన త్యాగఫలమే నేడు మేడే జరుపుకుంటున్నామని వారు అన్నారు. మేడే ఒక చారిత్రాత్మక చైతన్య దినమని, చికాగోలో ఉన్న కొంతమంది రక్త తర్పణం చేసి కేవలం తమ దేశంలో ఉండే కార్మికవర్గానికే కాకుండా ప్రపంచానికి కొత్త వెలుగును అందించారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చక్ర సిమెంట్ యాజమాన్యం అధిపతులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# పెన్ పవర్
## గుంటూరు | బాపట్ల | పల్నాడు

## నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన స్వచంధ సేవా సంస్థ అసిస్ట్



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 01**

పట్టణంలోని ప్రముఖ స్వచంధ సేవా సంస్థ అసిస్ట్ మరియు హైదరాబాద్ లోని కే ఎన్ ఎ సంస్థ ద్వారా చిలకలూరిపేట లోని సుభానినగర్ కు చెందిన 200 మంది ఒంటరి మహిళలకు ఈ రోజు ఉచితంగా 3,00,000/- ల విలువ కలిగిన బియ్యం, కందిపప్పు, నూనె మరియు గోధుమ పిండి ఇవ్వటం జరిగింది. తమకు ప్రతినెలా ఉచితంగా నిత్యావసర సరుకులు ఉచితంగా ఇచ్చి తమను ఆదుకుంటున్నందుకు మహిళలు ఆనందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్ట్ సంస్థ అధినేత డాక్టర్ జాష్టి రంగారావు, కే ఎన్ ఎ సంస్థ నుండి అస్మా , అసిస్ట్ సంస్థ అసోసియేట్ డైరెక్టర్ ఎం. విష్ణుప్రియ, అసిస్ట్ సిబ్బంది మరియు మహిళలు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ సభను విజయవంతం చేయాలి

**– గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ కోటేశ్వరరావు**



**పెన్ పవర్, మే01,అద్దంకి**

అమరావతి రాజధాని పునఃనిర్మాణం కొరకు శంఖు స్థాపన చేయుటకు భారత ప్రధాని నరేంద్ర మోడీ వస్తున్న సందర్భంగా నియోజకవర్గం లోని నియోజకవర్గం ప్రతి ఒక్కరూ సభకు హాజరువ్వాలని రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు అన్నారు. అమరావతిలో జరిగే ప్రధాని మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు పిలుపు నిచ్చారు. బల్లికురవ గ్రామంలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ,టీడీపీ మండల అధ్యక్షుడు,మరియు సర్పంచ్ లు,ఎంపీటీసీ లు, తెదేపా నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# నెలలో మొదటి రోజునే
# ఠంచనుగా పింఛన్ల పంపిణీ

**రాష్ట్ర ప్రజల కలల రాజధాని అమరావతి పునర్నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి.**

**రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర..!**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం,మే, 01**

రాష్ట్ర ప్రభుత్వం పింఛనుదారులకు ప్రతి నెల మొదటి రోజునే ఠంచనుగా పింఛన్లను అందించి ఆర్థిక భద్రత కల్పిస్తోందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.గురువారం ఉదయం ఆయన ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుతో కలిసి నగరంలోని 41వ డివిజన్ రాజీవ్ నగర్, అదేవిధంగా సుల్తానగరం గ్రామంలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఇంటింటికి తిరిగి పింఛన్లు అందించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పింఛన్ల కార్యక్రమానికి నాడు శ్రీకారం చుట్టారని, దానికి కొనసాగింపుగా 2014- 2019 టిడిపి ప్రభుత్వ పరిపాలన కాలంలో రూ.200 ల పింఛన్ మొత్తాన్ని ఒకేసారి రూ.2 వేలకు పెంచిన ఘనత నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ప్రస్తుతం మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పింఛను రూ. 3 వేల నుంచి రూ.4 వేలకు పెంచి పింఛనుదారులను ఆర్థికంగా ఆదుకుందన్నారు. వికలాంగులకు రూ.6 వేలు, పూర్తిగా మంచానికే పరిమితమై లేవలేని స్థితిలో ఉన్న అభాగ్యులకు రూ.15 వేలు పింఛన్ అందించి వారి జీవితాలకు అండగా నిలబడిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా 64 లక్షల మందికి ప్రతి నెల ఒకటవ తేదీనే ఇంటింటికి పించను అందిస్తున్నామని, అదేవిధంగా మచిలీపట్నం నియోజకవర్గంలో దాదాపుగా 30 వేల పింఛన్దారులకు ప్రతి నెలా వారి చేతికి సకాలంలో అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రతి నెల మొదటి రోజునే నూరు శాతం పింఛన్లు పంపిణీ చేయాలనే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ప్రతి సంవత్సరం పింఛన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.33 వేల కోట్లను వెచ్చిస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రజల కలల రాజధాని అమరావతి పునర్నిర్మాణం ఆంధ్ర రాష్ట్రం మద్రాస్ నుంచి విడిపోయిన అనంతరం హైదరాబాద్ రాజధానిగా పరిపాలన సాగించామని, అయితే 2014లో రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రానికి రాజధాని లేకపోవడంతో రాష్ట్రానికి భౌగోళికంగా మధ్యలో రాజధాని నిర్మాణం నిర్మించాలనే లక్ష్యంతో కృష్ణా గుంటూరు జిల్లాల మధ్య రాజధాని నిర్మాణానికి అప్పటి టిడిపి ప్రభుత్వ హాయంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేత శంకుస్థాపన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అయితే తర్వాత వచ్చిన ప్రభుత్వం వారి స్వార్థ ప్రయోజనాల కోసం రాజధాని నిర్మాణాన్ని



విస్మరించిందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో రాజధాని నిర్మాణానికి ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ, అదేవిధంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజధాని పునర్నిర్మాణానికి అడుగులు ముందుకు వేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో రాజధాని పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి దేశ ప్రధాని రేపు శుక్రవారం అమరావతికి రానున్నారని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రాజధాని నిర్మాణాన్ని అమరావతిలో చేపట్టారని, రాజధాని నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని మంత్రి కోరారు. చరిత్రలో నిలిచిపోనున్న ఈ కార్యక్రమానికి ప్రతి ఇంటి నుంచి ఒకరు హాజరై దేశ ప్రధానికి స్వాగతం పలకాలని కోరారు.ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అంగవైకల్యం కలిగిన వారికి రూ.6 వేలు, దీర్ఘకాలిక సమస్యలతో బాధపడుతూ మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు పింఛను సకాలంలో అందిస్తూ ఆర్థికంగా అండగా ఉంటుందన్నారు. నెలలో మొదటి తేదీనే లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పింఛన్ అందించి వారి కళ్ళల్లో సంతోషాన్ని నింపుతోందని, పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వారి ఆనందాన్ని ఆస్వాదిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ బండి రామకృష్ణ, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ తదితరులు మంత్రితో పాటు ఉన్నారు.

## కేంద్ర నిధులతో గుడివాడ ప్రజల సమస్యల పరిష్కరిస్తా

**– ఎంపీ వల్లభనేని బాలశౌరి..!**

**ఎన్టీఆర్ తర్వాత గుడివాడ అభివృద్ధికి... బాలశౌరి ఎంతో కృషి –ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.**




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మే, 01:**

పార్లమెంట్ సభ్యుడిగా ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాను. గుడివాడ సమస్యలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నా దృష్టికి తీసుకువస్తున్నారు. గుడివాడలో మూడు ప్రధాన సమస్యలపై దృష్టి పెట్టాం. గుడివాడ మెయిన్ రోడ్, బైపాస్ రోడ్ల అభివృద్ధి.... రైల్వే అండర్ పాస్ ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉండడంతో.... కేంద్ర నిధులతో గుడివాడ అభివృద్ధికి కృషి చేస్తున్నాం. 18 కోట్లతో ఇంజనీరింగ్ కాలేజ్ వరకు మెయిన్ రోడ్డు అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాం. సెంట్రల్ లైటింగ్, డివైడర్లతో నిర్మించే ఈ రహదారి అభివృద్ధికి అవసరమైతే మరో ఐదు కోట్లు కూడా తీసుకొస్తాను. దుమ్ము ధూళి లేకుండా స్వచ్ఛమైన గుడివాడ రూపకల్పనకు కృషి చేస్తాను. గ్రామీణ ప్రాంతాల్లో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి కృషి. గుడివాడ నియోజకవర్గంలో ఏడాదికి రెండు చొప్పున సిఎస్ఆర్ నిధులతో కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తాం. గుడివాడ – కంకిపాడు రోడ్డు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి కృషి చేస్తున్నా. గుడివాడ చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం జరుగుతుంది. పార్లమెంటు పరిధిలోని ఎమ్మెల్యేలతో మమేకమై ప్రజల సమస్యల పరిష్కరిస్తాను. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ..అన్న ఎన్టీఆర్ తర్వాత గుడివాడ అభివృద్ధికి ఎంపీ బాలశౌరి చేస్తున్న కృషి ఎనలేనిది.కేంద్ర ప్రభుత్వ నిధులతో మెయిన్ రోడ్ అభివృద్ధి.దుమ్ములేని గుడివాడ రోడ్లను త్వరలో చూడబోతున్నాం.గుడివాడ అభివృద్ధి నిధుల కోసం ఎంపీతో కలిసి మూడుసార్లు ఢిల్లీ వెళ్లాను. ముందుగా ఎండ్ టూ ఎండ్ వరకు మెయిన్ రోడ్డు అభివృద్ధి పనులు జరుగుతాయి. బైపాస్ రోడ్డు ఇతర సమస్యల పరిష్కారానికి కూడా కృషి చేస్తున్నాం.గుడివాడ అభివృద్ధికి వ్యక్తిగత శ్రద్ధతో కృషి చేస్తున్న.... సోదరుడు ఎంపీ బాలసౌరీకి ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్న. మీడియా సమావేశంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వర రావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అమరావతి పునర్నిర్మాణకార్యక్రమం కు జిల్లా నుంచి తరలి వెళ్తున్న ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు గలగకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మే 1**

అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో, కలెక్టరేట్ సిబ్బందితో మరియు వీక్షణ సమావేశం ద్వారా భోజన స్టాల్స్ వద్ద విధులు కేటాయించిన అధికారులతో, అన్ని మండల తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, జడ్పీ సీఈఓ లు, ఎంపీడీవోలు, ఎమ్మెస్వోలు, డి హెచ్ హెచ్ లు, సిఎస్ఓ లతో ఆయన సమావేశం నిర్వహించారు. రాజధాని అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమానికి హాజరైనందుకు బాపట్ల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు సిద్ధమవుతున్నారని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. వారి కొరకు ప్రతి మండలానికి అధిక సంఖ్యలో బస్సులు ఏర్పాట్లు చేయడమైనదని అన్నారు. మండలానికి కేటాయించిన బస్సులలో 50 శాతం ప్రజాప్రతినిధులకు కేటాయించాలని ఎంపీడీవోలకు ఆయన సూచించారు. కేటాయించిన బస్సుల్లో పూర్తి శాతం ప్రజలతో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఖాళీ బస్సులతో బయలుదేరకూడదని, బస్సుల్లో ప్రజలను ఎక్కించేటప్పుడు ప్రజాప్రతినిధుల సహకారం తీసుకోవాలని ఆయన ఎంపీడీవోలకు సూచించారు. ప్రతి బస్సులో ఒక మహిళా పోలీస్, ఆశ వర్కర్,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సహాయకులుగా ఉంటారని ఆయన తెలిపారు. మహిళా పోలీసులు లేని బస్సులో పోలీసులను ఏర్పాటు చేయాలని ఆయన పోలీస్ శాఖకు తెలిపారు.బస్సులో ఉండే సిబ్బంది బస్సులో ప్రయాణికుల, ఫోన్ నెంబర్లతో సహా పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. బస్సులో వచ్చిన ప్రజలు తిరిగి వారి గ్రామమునకు చేరుకునే వరకు పూర్తి బాధ్యత వారిదేనని జిల్లా కలెక్టర్ తెలిపారు. బస్సులోని ప్రయాణికులకు ఒక్కొక్కరికి 4 చొప్పున ఓఆర్ఎస్ ప్యాకెట్లను సరఫరా చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కి ఆయన సూచించారు.ప్రజల కొరకు ఏర్పాటు చేసిన బస్సులు 1వ తేది రాత్రి 7:00 నుండి 9 గంటల లోపు కేటాయించిన ప్రాంతాలకు చేరుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. బస్సులో వచ్చిన డ్రైవర్, సహాయకులకు ఆ రాత్రికి భోజన,బస ఏర్పాట్లు చేయాలని ఆయన ఎంపీడీవోలకు తెలిపారు. 2వ తేదీ ఉదయం అల్పాహారాలు ముగించుకొని 9 గంటల లోపు బస్సులు బయలుదేరాలని వాటికి సంబంధించి అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. బాపట్ల జిల్లా



నుంచి తరలి వెళ్లే ప్రజలకు మధ్యాహ్నం మరియు రాత్రికి భోజన సౌకర్యాలు, త్రాగునీటి సౌకర్యాలు మండలాల వారీగా నాలుగు ప్రాంతాలలో స్టాల్స్ ఏర్పాటు చేయడమైనది ఆయన తెలిపారు. మార్టూరు, యద్దనపూడి, అద్దంకి,బల్లెకురవ, సంతమాగులూరు, జె.పంగులూరు, కొరిశపాడు మండలాల నుంచి వచ్చే ప్రజలకు మార్టూరు దాటిన తర్వాత తాడిపూడి గ్రామం వద్ద, పర్చూరు, చినగంజాం, కారంచేడు, చీరాల, వేటపాలెం, ఇంకొల్లు మండలాల నుండి వచ్చే ప్రజలకు ప్రతిపాడు లో పెట్రోల్ బంకు దగ్గర, బాపట్ల, కర్లపాలెం, నగరం, చెరుకుపల్లి, మండలాల నుండి వచ్చే ప్రజలకు పొన్నూరు ఆర్టీసీ బస్టాండ్ లో, రేపల్లె,వేమూరు, నిజాంపట్నం, అమర్తలూరు, భట్టిప్రోలు, కొల్లూరు, చుండూరు, పిట్లవాని పాలెం మండలానికి చెందిన ప్రజలకు నందివెలుగు సర్కిల్ దగ్గర భోజన స్టాల్స్ ఏర్పాటు చేయడమైనదని ఆయన తెలిపారు. ఆ స్టాల్స్ వద్ద భోజన సౌకర్యాల ఏర్పాటు కొరకు అధికారులకు విధులు కేటాయించడమైనదని ఆయన తెలిపారు. ఆ స్టాల్స్ కు వచ్చే బస్సులు వాటి నెంబర్లు, బస్సుల్లో ప్రయాణికుల యొక్క సంఖ్య వివరాలు అధికారులకు అందజేయడమైనదని, దాని ప్రకారంగా బస్సులో ప్రయాణించే వారికి భోజనము, పండ్లు, వాటర్ బాటిల్లను ఆసంఖ్య ప్రకారం ముందుగా బాక్స్ లను ఏర్పాటు చేసుకొని బస్సులలో అందించాలని, ఎక్కడా కూడా



జాప్యం జరగకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. పి 11 అని కాగితం అంటించిన బస్సులకు మాత్రమే భోజనం అందించాలని ఆయన అధికారులకు తెలిపారు.భోజన స్టాల్స్ వద్ద ఎటువంటి ఇబ్బందులు ఏర్పడకుండా సెక్యూరిటీని ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖకు ఆయన తెలిపారు. భోజన ప్యాకెట్లను ఎండలో ఉంచకుండా నీడ ప్రాంతంలో ఉంచాలని, అదేవిధంగా రాత్రి భోజనంనకు కూడా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. భోజన స్టాల్స్ వద్ద ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. బస్సులోని ప్రయాణికులు అనారోగ్యమునకు గురైనచో వారిని దగ్గరిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించేందుకు ఆరోగ్య కేంద్రాల సమాచారాన్ని తెలుసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. బాపట్ల జిల్లా నుంచి తరలి వెళ్లే బస్సుల కొరకు వెలగపూడిలో పి 11 ప్రదేశాన్ని పార్కింగ్ కొరకు కేటాయించడమైనదని ఆయన తెలిపారు. వెలగపూడి లో పార్కింగ్ సమస్య ఏర్పడకుండా జిల్లా నుంచి బయలుదేరే బస్సులపై జిల్లా పేరు, మండలం పేరు, గ్రామం పేరు, పి 11 అని పెద్ద అక్షరాలతో కాగితాలు అంటించాలని ఆయన తెలిపారు. బస్సులు గ్రామాల నుండి బయలుదేరిన దగ్గర నుండి తిరిగి ఆ గ్రామాలకు చేరేవరకు బస్సు యొక్క కదలికలను నమోదు చేయాలని అధికారులకు ఆయన సూచించారు. బస్సులకు డీజిల్ సరఫరా విషయంలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, ప్రజలను వారి గ్రామాలకు సురక్షతంగా చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనది జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. 25 మండలాలకు కోఆర్డినేటర్లను ఏర్పాటు చేయడమైనది అన్నారు. కంట్రోల్ రూమ్ నుండి ఈ కోఆర్డినేటర్లు ఆయా మండల అధికారులను ఫోన్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తూ ఉంటారని అన్నారు. ఈ కోఆర్డినేటర్లు బస్సులోని సిబ్బందితో మాట్లాడుతూ వారికి ఏ ఇబ్బంది రాకుండా చూసుకుంటానని అన్నారు. కోఆర్డినేటర్లు ఫుడ్ పాయింట్లు,రూట్ మరియు డాక్టర్ల సమాచారాన్ని కలిగి బస్సులోని సిబ్బందితో మాట్లాడుతూ వారికి దిశా నిర్దేశం చేస్తారని ఆయన తెలిపారు. ఎక్కడైనా సమస్య వచ్చిన ముందుగా ఎంపీడీవోలకు, మున్సిపల్ కమిషనర్లకు తెలియజేయాలని, వారు స్పందించిన పక్షంలో మండల ప్రత్యేక అధికారులకు,సిఎస్ఓలకు తెలియజేయాలని వారు స్పందించని ఎడల డిఆర్ఓ, పీ డి ఆర్ డి ఏ లకు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కోఆర్డినేటర్లకు సూచించారు. బస్సు బయలుదేరిన దగ్గర నుండి తిరిగి ఆ గ్రామానికి చేరుకునే వరకు కోఆర్డినేటర్లు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విఠలేశ్వర్, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, ఇతర జిల్లా అధికారులు మరియు 25 మండలాలకి కేటాయించిన కోఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త కుల జనగణన అమలు సామాజిక న్యాయ ప్రక్రియలో శుభ పరిణామము మేధ శ్రీనివాసరావు

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మే 1:**

మేడే గురువారం నాడు సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా కార్యాలయం (మేధ కాలేజీ ప్రాంగణం) నందు నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వము వచ్చే జనాభా లెక్కలలో కుల జనగణన కూడ లెక్కిస్తా మని దానికి సంబంధించి న ఆమోదం తెలు పుట పట్ల హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మేధ శ్రీనివాసరావు సమాజ వాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు ఇతర పెద్దలతో కలిసి కేకు కోసి సంతోషాన్ని పంచుకున్నారు. మేధ శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వతంత్రానికి పూర్వం 1881 నుండి 1931 వరకు నిర్వి రామముగా జనాభా లెక్కల తో పాటు కుల జనగణన జరిగినట్లు 1941 లో రెండో ప్రపంచ యుద్ధం వలన కుల జన గణన ప్రక్రియ ఆగినట్లు తెలియజేశారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత కేవలం ఎస్సీ, ఎస్టీ కులములు మాత్రమే లెక్కిస్తూ మిగతా ఓసీ బిసిలను కలిపి లెక్కిస్తున్నారు. నేతాజీ ములాయం సింగ్ యాదవ్ లల్లు ప్రసాద్ యాదవ్ , శరద్ యాదవ్ , బీపీ మండల్ ఇటీవల కాలంలో అఖిలేష్ యాదవ్ తేజస్వి యాదవ్ స్టాలిన్ తదితర బీసీ నాయకులు 90 సంవత్సరాల క్రితం చేపట్టిన సమాచారం ఆధారంగా నేటి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాతిపదికగా చేపట్టడం ఏ విధంగా సమంజసం అని ప్రశ్నిస్తూ ఉన్నారు. భారతదేశంలో కుల జనగణనకు సంబంధించిన వివిధ ఘట్టాలను వివరించే కుల జనగణన భారతదేశము కరపత్రమును ఆవిష్కరించారు. బీహార్ , తెలంగాణ ఒరిస్సా కర్ణాటక ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలలో



కుల జన గణన ప్రక్రియ పూర్తిగా కొన్నిచోట్ల అసంపూర్తి దశలలో కలదు. ఎన్డీఏ ప్రభుత్వము హామీ ఇచ్చిన విధంగా కుల జనగణన ప్రక్రియ సకాలంలో ఎటువంటి లోపాలు లేకుండా న్యాయస్థానాలలో రాజ్యాంగబద్ధంగా నిలబడే విధంగా, చారిత్రాత్మకంగా, రిజర్వేషన్లు అమలులోకి. తీసుకుని వచ్చిన విధంగా, అదే చిత్తశుద్ధితో పూర్తి చేయాలని కోరుకోవడం జరిగింది. గతంలో కాంగ్రెస్ పార్టీ ఒకసారి 2011 చేపట్టి ప్రక్రియ సరిగా జరగలేదని సమాచారం పబ్లిష్ చేయలేదు అటువంటి పరిస్థితి రాకుండా ఎన్డీఏ ప్రభుత్వము కుల జన గణన అమలు జరిపి



ఓబీసీ ప్రజల చిరకాల వాంఛను నెర వేర్చాలనే ఆశా భావాన్ని వ్యక్తం చేయడం జరిగింది. తదనంతరం 500 మందికి పైగా పాదచారులకు ప్రయాణికులకు చల్లని మజ్జిగ ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో విలియం బూత్ కాలేజీ ప్రిన్సిపాల్ దాసరి శ్యామ్ లివింగ్ స్టన్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జెట్టి జోసెఫ్ బీసీ బహుజన బడుగు బలహీన వర్గాల నాయకులు గండికోట వెంకట్రావు కాండ్రు శరత్ కుమార్ బోయిన సూరిబాబు కొమ్మన బోయిన ఫణి కుమార్ ఎర్రాకుల వాసు దర్శి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవం



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 01**

ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా యడ్లపాడు గ్రామంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక సీఐటీయూ, రైతుసంఘం, వ్యవసాయ కార్మికసంఘం సంయుక్తంగా ఆధ్వర్యంలో మండల కేంద్రమైన యడ్లపాడు మేడే సందర్భంగా పీఆర్ విజ్ఞాన కేంద్రం, తహసీల్దార్ కార్యాలయం కూడలి వద్ద సీఐటీయూ పతాకాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కార్మిక శక్తి దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తోంది. అనేక అనుబంధ సంఘాలు ఉన్నప్పటికీ, సమిష్టిగా ఉద్యమించినప్పుడే కార్మికుల హక్కులు సమర్థంగా సాధించగలమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం నేత పోపూరి సుబ్బారావు, సీఐటీయూ నాయకులు కాట్రగడ్డ వెంకట్రావు, ఆర్ ఆంజనేయులు, రైతుసంఘం మండల నాయకులు జరుగుల శంకరరావు, బందెల పీటర్, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా నాయకుడు కారుచోల రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి శ్రామికులే పట్టు కొమ్మలు







**వేటపాలెం,పెన్ పవర్,మే 01**

వేటపాలెంలో పెయింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మే డే కార్యక్రమంలో చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏ దేశ అభివృద్ధికైనా శ్రామికులే పట్టు కొమ్మలు, ఆర్థిక రంగానికి వెన్నుముక లాంటి వారన్నారు. నేడు అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా కార్మికులందరికీ మే డే శుభాకాంక్షలు అంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెయింటర్స్ అసోసియేషన్ సభ్యులు తమ్మినేని రాఘవ, వడ్డే శేషయ్య, షేక్ సుభాని, అక్కల నాగార్జున రెడ్డి, కత్తుల నాగభూషణం, గంటా చంద్ర, షబ్బీర్ మరియు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల పునఃనిర్మాణానికి 985 లక్షలు మంజూరు

**– విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**పెన్ పవర్, మే 01,అద్దంకి**

నియోజకవర్గంలోని గ్రామాలను కలిపే రోడ్ల పునఃనిర్మాణానికి ఏపీ పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ 9కోట్ల 85లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తూ నేడు జీవో 309 ను విడుదల చేసిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు . అద్దంకి మండలంలో శాంతినగర్ నుండి వెంపరాల – ఉప్పలపాడు – మైలవరం 510లక్షలు, బల్లికురవ మండలం కొప్పెరపాడు నుండి జమ్మలమడక వయా కొత్తూరు, వెలమవారిపాలెం వరకు 475 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. ఈ రోడ్లను త్వరలోనే పునర్నిర్మాణం చేపట్టనున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.

# మేడే స్ఫూర్తితో కార్మిక చట్టాలను రక్షించుకుందాం

**సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ**

**ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం**








**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మే 1**

వాడవాడలా ఎర్రజెండా రెపరెపలు పలు ప్రదేశాల్లో ర్యాలీలు నిర్వహించిన ఏఐటీయూసీ శ్రేణులు మేడే వర్ధిల్లాలి... ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి.. పోరాడితే పోయేదేం లేదు బానిస సంకెళ్లు తప్ప అనే నినాదాలతో ప్రపంచ కార్మికుల దినోత్సవం బాపట్ల జిల్లాలో గురువారం పండుగల జరిగింది. జిల్లాలో వాడవాడలా ఏఐటీయూసీ సీపీఐ జెండాలను అవిష్కరించారు. పలు ప్రాంతాల్లో రిక్షా యూనియన్‌లు, ఆటో యూనియన్‌ల ఆద్వర్యంలో తప్పెట్లతో డీజే పాటలతో ఉత్సాహంగా ఉరకలెత్తి కార్యికుల ఐక్యత చాటారు. ఏఐటీయూసీ సీపీఐ నాయకులు కార్మికుల చారిత్రాత్మక పోరాటాలు,మహానేతల త్యాగాలు, కార్మికులు చెమట చుక్కలతో రక్తార్పణంతో సాధించుకున్న కార్మిక చట్టాలను రక్షించుకుందాం అని శపథం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల అవలంభిస్తున్న వ్యతిరేఖ విధానాలపై మండిపడ్డారు. కార్మికులు కన్నెర్ర చేస్తే కాలిపోతారని హెచ్చరించారు. బాపట్ల జిల్లా సీపీఐ కార్యదర్శి తన్నీరు సింగరకొండ జిల్లా కేంద్ర బాపట్లతో పాటు కర్లపాలెంలోని పలు ప్రాంతాల్లో కార్మిక నాయకులతో కలిసి ఏఐటీయూసీ సీపీఐ బీకేఎంయూ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం సింగరకొండ మాట్లాడుతూ ఎనిమిది గంటల పని విధానం కోసం చికాగో కార్మికులు చేసిన పోరాటం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కార్మికుల్లో స్ఫూర్తి నింపిందన్నారు. కానీ నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పోరాటాలతో సాధించుకున్న చట్టాలను రద్దు చేసేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రపంచ కార్మికుల దినోత్సవ స్ఫూర్తితో కార్మిక చట్టాల రక్షించుకునేందుకు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.చీరాల నియోజకవర్గంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటి దాసు,సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిరమల ప్రకాష్‌బాబు, బాసి పైడయ్య నేతృత్వంలో మున్సిపల్ కార్మికులు,ఆటో యూనియన్, డీజేలు,డప్పు వాయిద్యాలతో ఉత్సాహమైన ర్యాలీ నిర్వహించారు. అద్దంకి నియోజకవర్గంలో కేఎల్‌డీ ప్రసాద్, షేక్ మహ్మద్‌ముస్తాఫా నేతృత్వంలో వాడవాడలా ఎర్ర జెండాలను ఎగరవేశారు. రేపల్లెలో అంగన్‌వాడీ జిల్లా కన్వీనర్ వాణిశ్రీ, బాలాజీ, నాగాంజనేయులు,బిక్షాలు నేతృత్వంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేమూరు నియోజకవర్గంలో బండారు శ్రీనివాసరావు, బావిరెడ్డి ప్రభాకర్ నేతృత్వంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి.

# కార్మికుల కష్టం బంగారం కన్నా విలువైనది - కాగిత కృష్ణ ప్రసాద్..!









**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మే,01**

ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం బంటుమిల్లి సెంటర్లో ఆటో కార్మికులతో కలిసి మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ హాజరయ్యారు. కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్మికుల జెండాను ఆవిష్కరించారు. కార్మికులతో కలిసి మేడే వేడుకలను జరుపుకున్నారు. కార్మికులకు స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో భవన నిర్మాణ వృత్తి అత్యంత విలువైనదని ఎంత ధనికుడైన నివసించాలంటే ఇంటిని కార్మికుడే కట్టివ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కార్మికులందరూ గ్రూపుగా ఏర్పడి ఇన్సూరెన్స్ చేసుకోవాలని సూచించారు. ప్రమాదాల సమయంలో ఆ ఇన్సూరెన్స్ కుటుంబానికి అండగా నిలుస్తుందని వివరించారు. నేను కూడా ఒక కార్మికుడినే నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన నేను ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చాను కాబట్టి కార్మికుల కష్టం నాకు తెలుసు అని కాగిత కృష్ణ భావోద్వేగంగా చెప్పారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కార్మికులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటి సిబ్బంది అంటూ వసూళ్లూ

**గతంలోనూ ట్రేడ్ లైసెన్సుల పేరుతో దోపిడి**

**మోసగాళ్ల వసూళ్లకు మున్సిపాలిటీ పేరు వాడుకుంటున్న వైనం**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 01**

చిలకలూరిపేట: ఈ మధ్య కాలంలో మున్సిపాలిటీ పేరు చెప్పి డబ్బులు వసూలు చేసేవారు పెరిగిపోతున్నారు. మున్సిపాలిటీ పేరు చెబితేనే డబ్బులు ఇస్తారనుకున్నారో ఏమో మోసగాళ్లు మున్సిపాలిటీ ఉద్యోగుల అవతారం ఎత్తుతున్నారు. గతంలో ట్రేడ్ లైసెన్సుల కోసం గుర్తుతెలియని వ్యక్తి పట్టణంలోని పలు వ్యాపార, వాణిజ్య వర్గాల వారి నుంచి డబ్బులు వసూలు ప్రారంభించారు. ఈ నోటా, ఆ నోటా విషయం మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు దృష్టికి రావడం వెంటనే స్పందించి, ప్రజలను అప్రమత్తం చేస్తూ మీడియాకు ప్రకటన విడదల చేయడం, పోలీసుల దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లటం జరిగిన విషయం పట్టణ ప్రజలకు విదితమే. తాజాగా బుధవారం రాత్రి ఇరువురు మహిళలు ఆటోలో వచ్చి చిన్న హోటళ్లు, తినుబండరాల దుకాణాల వద్ద తాము మున్సిపాలిటీ కి చెందిన వారమని డబ్బులు ఇవ్వాలని బెదిరింపులకు దిగారు. కొంతమంది మాత్రం ఎందుకొచ్చిన గొడవ అనుకుంటూ ఎంతో కొంత ఇచ్చి పంపారు. కొంతమంది వ్యక్తులు ఎదురు తిరిగి మీకు డబ్బులు ఇందుకు ఇవ్వాలని ప్రశ్నించటంతో వివాదం లేకుండా జారుకున్నారు. ఈ విషయం ఓ సీసీ కెమెరాలో రికార్డు కావడంతో విషయం బయటకు పొక్కింది. ఇద్దరు మహిళలు, బయట ఉన్న ఆటోలో వ్యక్తి కూడా ఈ కెమెరాలో చిక్కింది. మోసగాళ్లు అందరూ కూడా మున్సిపాలిటీ పేరు వాడుకుంటూనారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు ప్రజల్లో, వ్యాపార, వాణిజ్య వర్గాల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. మరోవైపు ఇటువంటి వ్యక్తల పట్ల వ్యాపారవర్గాలు అప్రమత్తంగా వ్యవహరించాలిన పరిస్థితి నెలకొంది.

# వ్యవసాయ కళాశాలలో మే డే ఉత్సవాలు





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మే 1**

ఐకమత్యమే కార్మికుల బలమని కార్మికులు సంఘటితంగా పోరాడితే వారి హక్కుల సాధన సాధ్యమని బాపట్ల వ్యవసాయ కళాశాల ఇంచార్జ్ అసోసియేట్ డీన్ డాక్టర్ ఎస్.ఆర్. కోటేశ్వరరావు అన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో టైం స్కేల్ వర్కర్స్ యూనియన్ చే నిర్వహించబడిన ప్రపంచ కార్మిక దినోత్సవ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.... ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎనలేనిదని వారి సేవలను కొనియాడారు. మే డే స్ఫూర్తితో విశ్వవిద్యాలయ కార్మికులు అకుంఠిత దీక్షతో తమ సేవలను అందిస్తూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తొలుత మే డే పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఉద్యోగ విరమణ పొందిన 14 మంది కార్మిక సోదరులకు ఈ సందర్భంగా ఘన సన్మానాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ టైం స్కేల్ వర్కర్స్ యూనియన్ సెక్రటరీ సిహెచ్.బాబు ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి బి. అరవింద్, లైబ్రేరియన్ డాక్టర్ టి. శ్రీనివాసరావు, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జి సిఐటియు బాపట్ల యూనియన్ సభ్యులు కె. గంగయ్య, కె. రవి కిరణ్ పలువురు టైం స్కేల్ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కార్మికులకు అండ.. ఎర్రజెండా..

- ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ధనలక్ష్మి - ఐటిసి వద్ద ఫెడరేషన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు
- ఈ నెల 20 న జాతీయ సమ్మెను విజవంతం చేయాలని పిలుపు
- హక్కుల గురించి మాట్లాడే అర్హత టీఎన్ టి యుసి కు లేదు - లేబర్ కోడ్స్ రద్దుకు ఐక్యంగా పోరాడుదాం











**చీరాల ,పెన్ పవర్,మే 01**

కార్మికులకు అండ ఎర్ర జెండా అని పోరాటాలతోనే హక్కులు సాధ్యమవుతాయని ఆదిశగా ఏపీ ఫెడరేషన్ పనిచేస్తూ కార్మికుల హక్కుల కోసం పోరాటం చేస్తుందని ఏపీ ఫెడరేషన్ ఆఫ్ ఐఎల్ టిడి కంపెనీ వర్కర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి అన్నారు.బుధవారం మేడే సందర్భంగా స్థానిక ఐఎల్టిడి కంపెనీ గేటు వద్ద ఏపీ ఫెడరేషన్ ఆఫ్ ఐ ఎల్ టి డి కంపెనీ వర్కర్స్ (సిఐటియు) అనుబంధ ఆధ్వర్యంలో మే డే వేడుకలను ఫెడరేషన్ నాయకులు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి మేడే జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.కార్మికుల సంక్షేమం వారి హక్కుల సాధన కోసం ఫెడరేషన్ ఆది నుంచి పనిచేస్తుంది అన్నారు.ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న కార్మికవర్గం పండుగ మేడే విజయవంతంగా జరుగుతుందన్నారు. కార్మికరాజ్యం వచ్చినప్పుడే కార్మికులకు పూర్తి హక్కులను రక్షించుకోలగుతామని, పటిష్టంగా అమలు జరుగుతాయన్నారు. ప్రస్తుతం నరేంద్రమోడీ ప్రభుత్వం ఇప్పటికే కార్మికులకు ద్రోహం చేసే విధంగా కార్మికచట్టాలన్నీ యజమానులకు అనుకూలంగా మార్చివేసిందన్నారు. దేశంలో ఉండే ప్రభుత్వరంగ సంస్థలను సైతం అంబానీ, అధానీ, జిందాల్ వంటి కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతుందన్నారు. రాజ్యాంగ హక్కులకు భంగం కలిగిస్తుందన్నారు. ఇటువంటి కార్మిక వ్యతిరేక కేంద్రం ప్రభుత్వానికి రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలు దాసోహమవుతున్నాయి అన్నారు. కార్మికుల మధ్య ఐక్యతను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్న టి ఎన్ టియుసి కి అసలు కార్మికుల హక్కుల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. కార్మికుల హక్కులను హరించే విధంగా యాజమాన్యం తీసుకువచ్చిన లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా రద్దు చేసే వరకు ఫెడరేషన్ కార్మికుల కోసం వారి సంక్షేమం కోసం పోరాటాలు చేస్తుందని ఈ పోరాటాలకు కార్మికులంతా ఐక్యం కావాలని కోరారు.కార్మికులు రక్తం చిందించి పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినం పోయి రోజుకి 14 గంటల పనిచేసే విధానం లేబర్ కోడ్స్ తీసుకు వస్తుంది కావున కార్మికులు అంతా ఏకతాటిపైకి వచ్చి పోరాటం చేయాలన్నారు. కార్పొరేట్ అంబానీ, అదాని లకు లాభాలు చేకూర్చే విధంగా తెచ్చిన లేబర్ కోడ్స్ అమలు అడ్డుకోవటానికి ఈనెల 20వ తారీఖున చేపట్టిన జాతీయ సమ్మెను కార్మికులంతా ఐక్యమత్తమై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పేరాల సెంటర్లో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం వసంత రావు, ఎల్ జయరాజు, ఆర్ వి ఎస్ రామిరెడ్డి, ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జి సుధాకర్,బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు బోయిన పోతురాజు, ఘంటా సుధీర్, రాష్ట్ర కోశాధికారి పఠాన్ కాలేషా,సి హెచ్ భాస్కర్ రావు, తిరుమల రావు, ఎం సత్య మూర్తి, బోయా పోతురాజు, పలువురు ఫెడరేషన్ నాయకులు పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే









**చీరాల,పెన్ పవర్,మే మే 01**

చీరాల పట్టణం 29 వ, 3 వ వార్డు వేటపాలెం మండలం చల్లారెడ్డి పాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ నగదు అందజేశారు. సచివాలయ సిబ్బంది అందరికీ సక్రమంగా పెన్షన్లు అందిస్తున్నాడా లేదా అని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రషీద్ ఏం సి చైర్మన్ కౌతరపు జనార్ధన్ మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు మరియు అధికారులు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## 100 కుటుంబాలు టిడిపిలోకి చేరిక














**చీరాల,పెన్ పవర్,మే 01**

చీరాలలో 29వ వార్డు నందు గురువారం వల్లపు వేణు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సమక్షంలో 100 కుటుంబాలు టిడిపి పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి కండువా కప్పారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలు నచ్చి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని అన్నారు. కొత్త, పాత కలయికతో సమిష్టిగా పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రషీద్ ఏం సి చైర్మన్ కౌతరపు జనార్ధన్ మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు మరియు అధికారులు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే









**వేటపాలెం,పెన్ పవర్,మే 01**

వేటపాలెం మండలం చల్లారెడ్డి పాలెం గ్రామం నందు చలివేంద్రం ప్రారంభోత్సవం చేసిన చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఈ సందర్భంగా శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ, వేసవి కాలంలో గొంతు ఎండిపోతుంటుంది. అందుకే చుక్క నీటి కోసం అల్లాడిపోతుంటాం. ఇక రోడ్డుపైకి వస్తే మండుటెటండంలో దాహర్తి వేస్తూ ఉంటుంది . అందుకని వేసవి కాలాన్ని దష్టిలో ఉంచుకొని సామాన్య ప్రజలకు, పాదచారులకు, అందరి దాహార్తిని తీర్చేందుకు ఈచలివేంద్రం ఏర్పాటు చేసినట్లు దీన్ని ప్రజలు సద్వినియెగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చల్లారెడ్డి పాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు కీర్తి పూర్ణ , కీర్తి వెంకటేశ్వర్లు ,కొత్త నాగు,బాలు, ఆర్కే నాయుడు,పంచాయతీ సెక్రెటరీ రామ్మోహన్ రావు, గ్రామ నాయకులు మరియు అధికారులు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో

### కత్తుల వానిపల్లి సమీపంలో నీటి కుంట పనులను తనిఖీ చేసిన ఎంపీడీవో.

### కూలీలకు పలు సూచనలు సలహాలు.

**కొమరోలు పెన్ పవర్ మే 1**

కొమరోలు మండలం కత్తులవానిపల్లి గ్రామ సమీపంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పథకం పనులను గురువారం ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి సందర్శించి పరిశీలించారు .కత్తుల వానిపల్లి గ్రామ సమీపంలో నీటి కుంట పనులు జరుగుతున్నాయి .ఆ పనులను పరిశీలించిన ఎంపీడీవో కూలీలకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు .రోజువారి కూలీ 300 రూపాయలకు మించి పొందేందుకు తీసుకోవలసిన మెలకువలను ఆయన సూచించారు .ఎండ తీవ్రత అధికంగా ఉంటున్నందువల్ల కూలీలు ఉదయాన్నే పనులకు వచ్చి 10 గంటలలోపు ముగించుకొని వెళ్లాలని కోరారు. పనులు జరిగే చోట తాగునీటి సౌకర్యం కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లకు సూచించారు. ఆ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్, మేట్లు, కూలీలు పాల్గొన్నారు.

## తొలిరోజు 92శాతం పింఛన్ల పంపిణీ





**గుడ్లూరు, పెన్ పవర్, మే 01**

ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం ద్వారా, సాధారణ పింఛనుదారులకు నెలకు 4 వేల రూపాయలు ప్రభుత్వం అందిస్తున్నది. మండలం పరిధిలో తొలిరోజు 92 శాతం ఎన్టీఆర్; భరోసా పింఛన్ల పంపిణీ జరిగినదని ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు గురువారం తెలిపారు. ముందు రోజే పంపిణీ దారులకు నగదును అందజేయడంతో పాటు, ఉదయాన్నే పంపిణీ మొదలు పెట్టాలని ఆదేశాలు సిబ్బందికి తెలియజేయడంతో, ఒకటవ తేదీ ఉదయాన్నే పంపిణీ మొదలు పెట్టి, పింఛను దారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేశారు. చాలా గ్రామాల్లో పంపిణీదారులతో పాటు స్థానిక నాయకులు కూడా ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు. ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు; ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఒకటవ తేదీ ఉదయాన్నే లబ్ధిదారులకు అందజేయాలని ఆదేశాలు ఇవ్వడంతో, ముందురోజే పంపిణీదారులకు నగదును అందజేసి, ఉదయాన్నే పంపిణీ ఏర్పాట్లు చేసి 92 శాతం వరకు పంపిణీ చేయించడం జరిగినదని అన్నారు. మిగిలిన పింఛన్లను మరుసటి రోజు అనగా నేడు పంపిణీ చేయడం జరుగునని ఎంపీడీఓ ఈ సందర్భంగా తెలియజేశారు.

## మండవ మురళీకృష్ణకు ఘన సన్మానం





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 01**

ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ చైర్మన్ గా ఎన్నికైన మండవ మురళీకృష్ణ కి ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కామేపల్లి సీతారామయ్య,సంఘ సభ్యులు అభినందనలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్మల్ నగర్ లోని కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ చైర్మన్ మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని కమ్మ సంఘాలను కలుపుకుని సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, ఇప్పటికే రాష్ట్రంలో 12 హాస్టల్స్ ఉన్నాయని ఈ సంఖ్యను మరింత పెంచుతామని అన్నారు. ఈ ట్రస్ట్ ప్రధానంగా 4 అంశాలకు ప్రాధాన్యత ఇస్తుందని విద్య, వైద్యం, స్వయం ఉపాధి, క్రీడలు వంటి అంశాలపై దృష్టి సారిస్తుందని, ఎవరైతే మెరిట్ లో ఉండి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారో వారిని గుర్తించి ప్రోత్సహిస్తామని అన్నారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కామేపల్లి సీతారామయ్య మాట్లాడుతూ మురళీకృష్ణ సమర్థవంతంగా సేవా కార్యక్రమాలు చేపడతారని నమ్మకంతో వారికి ఈ బాధ్యతలు పెద్దలు ఇచ్చారని, అనతి కాలంలో ప్రకాశం జిల్లా సంఘానికి గుర్తింపు తెచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిడిపోతు వెంకటేశ్వర్లు, ఆళా హనుమంతరావు, కాట్రగడ్డ రఘుపతి రావు, పాటిబండ్ల వెంకటేశ్వర్లు, అబ్బూరి నవీన్, నాగబోయిన భాస్కరరావు, పావులూరి పద్మజ, వద్దెంపూడి సుజాత, మండవ సుబ్బారావు, బొడ్డపాటి వెంకట్, మోటుపల్లి వెంకటేశ్వర్లు చౌదరి, అంగలకుర్తి నరసింహారావు, కరిచేటి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరంలోని వివిధ సంఘాల ప్రముఖులు మురళీకృష్ణ ను కలసి శుభాకాంక్షలు తెలిపారు.

## 30 పోలీస్ యాక్టు కొనసాగింపు

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 01**

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఒంగోలు సబ్ డివిజన్ పరిధిలో మే 01 నుండి 31 వరకు 30 పోలీస్ యాక్టు అమల్లో ఉన్నందున్న ప్రజా సంఘాలు, యూనియన్లు, రాజకీయ పార్టీలు, సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు పోలీస్ ఉన్నతాధికారులు అనుమతి లేనిదే నిర్వహించరాదని డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన యెడల వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని డిఎస్పీ తెలిపారు.

# కార్మికుల సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యం.

### మేడే వేడుకల్లో పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ మే1**

గిద్దలూరు పట్టణంలోని కుమ్మరాంకట్ట సమీపంలో మెకానిక్ వర్కర్స్ యూనియన్, గిద్దలూరు నగర పంచాయతీ ప్రాంగణంలో నగర పంచాయతీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన "మేడే వేడుకల్లో ముఖ్య అతిథిగా గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి పాల్గొని జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని కార్మికులు, కర్షకులు, శ్రామికులు తమ శ్రమను ధారపోస్తూ దేశ, రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములుగా పని చేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు. ఉత్పత్తి, సేవారంగాలను బలోపేతం చేసే దిశగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధానం. తిరిగి కార్మికుల, పేదల జీవితాల్లో వెలుగు నింపుతుంది. మేడే సందర్భంగా కార్మిక, శ్రామిక,కర్షక లోకానికి మేడే శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులు సంక్షేమంతో వర్ధిల్లినప్పుడే సమాజ ప్రగతి సాధ్యం. ఎన్డీయే కూటమి ప్రభుత్వం కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని .ఉచిత ఇసుక విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చి కార్మికులకి అండగా నిలబడిందన్నారు. వారి జీవితాల్లో వెలుగులు నింపిందని. అలాగే రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆర్థికంగా వృద్ధి సాధించేందుకు కుటుంబానికో పారిశ్రామికవేత్తగా వుండాలన్న





ఆశయంతో సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు. అలాగే సమాజంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలనే లక్ష్యంగా సీఎం చంద్రబాబు చేపట్టిన పీ4 విధానం పేదలు, కార్మికుల కుటుంబాలకు చేయూతగా మారింది అని అన్నారు. గిద్దలూరు నగర పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు.పరిశ్రమలే రాష్ట్ర ప్రగతికి మెట్లు. అయితే గత ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం ప్రగతికి దూరమైంది. ఎన్డీయే





కూటమి అధికారంలోకి వచ్చిన పదినెలల్లో రాష్ట్రంలో పలు పరిశ్రమల స్థాపనతో పారిశ్రామిక రంగం కళకళలాడుతూ.. తిరిగి కార్మికుల, పేదల జీవితాల్లో వెలుగు కిరణాలు ప్రసరిస్తున్నాయి అని అన్నారు. కూటమి ప్రభుత్వం కార్మిక లోకానికి అండగా వుంటుందని". పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, కమిషనర్ శ్రీనివాసులు, సీఐటీయూ నాయకులు అవులయ్య, పట్టణ కౌన్సిలర్లు, , నాయకులు, కార్మిక సంఘ నాయకులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

### - కార్మిక వర్గానికి సిపిఎం పిలుపు
### - సుందరయ్య భవన్ లో మేడే జెండా ఆవిష్కరణ







**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 01**

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సిపిఎం సీనియర్ నాయకులు వై సిద్దయ్య పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా గురువారం సుందరయ్య భవన్ ఆవరణలో సిపిఎం పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు వై సిద్దయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వలన ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ, అతి తక్కువ వేతనాలతో పని చెయ్యడం, పని భద్రత లేకపోవడం లాంటి అనేక సమస్యలతో కార్మిక వర్గం నేటికీ ఇబ్బందులు పడుతున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులకు రక్షణ లేకుండా చేసి దోపిడీని తీవ్రతరం చెయ్యటానికి బ్రిటిష్ వారి కాలంలో పోరాడి సాధించిన 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లు తెచ్చింది అన్నారు బలమైన కార్మిక ప్రతిఘటన వలన ఐదు సంవత్సరాలుగా అమలు కాకుండా ఆపగలిగామన్నారు. మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్స్ పేరుతో కార్మిక చట్టాలకు పాతరేయాలని చూస్తోందని, ఈ లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే రాబోయే కాలంలో సంఘం పెట్టుకునే హక్కుతో సహ అనేక హక్కులు కోల్పోతామన్నారు. ఇప్పటికే బహుళజాతి సంస్థలు, స్పెషల్ ఎకనామిక్ జోన్‌లలో సంఘాలు పెట్టకుండా యజమానులు అనైతిక చర్యలకు పాల్పడుతున్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటాల్లోకి కలిసి రావాలని ఐకమత్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.

అనంతరం దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, పేదల ఆశాజ్యోతి, అమర జీవి కామ్రేడ్.పుచ్చలపల్లి సుందరయ్య 112వ జయంతి సందర్భంగా ఒంగోలు సుందరయ్య భవన్ లో ఆయన చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, కమిటి సభ్యులు బీ రఘురామ్, కంకణాల రమాదేవి, పి కల్పన సిపిఎం సీనియర్ నాయకులు గంధం నరసయ్య, జి శేషయ్య , జి శ్రీనివాసులు, ఎం ఎల్ వి ప్రసాద్ రావు ఆఫీస్ కార్యదర్శి షేక్ అమీర్, కె గురుస్వామి, జి రవికుమార్, తిరుపతయ్య లక్ష్మీనారాయణ కార్యకర్తలు పాల్గొన్నారు.

# యుటీఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, మే 1**

పట్టణంలో యుటీఎఫ్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. మే డే సందర్భంగా యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి టి రమణారెడ్డి అధ్యక్షతన సీనియర్ నాయకులు వి మాలకొండారెడ్డిచే యుటిఎఫ్ జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న యూటీఎఫ్ సీనియర్ నాయకులు మీగడ వేంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ 1886న అమెరికాలోని షికాగోలో కార్మికుల బలిదానాల కారణంగా "మే డే" జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈబలిదానాల మేరకు కార్మికులకు రోజుకు 8 గం పని విధానాన్ని అమలుకు చట్టాలు చెయ్యడం జరిగిందన్నారు. ప్రస్తుతం కేంద్రప్రభుత్వం 29 కార్మిక చట్టాలు రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ రూపంలో కార్మికుల హక్కులు హరించే ప్రయత్నం చేయడాన్ని ఖండిస్తున్నట్లు వి మాలకొండారెడ్డి జె వి వి నాయకులు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రైవేటీకరణ ఫలితంగా కంపెనీలు కార్మికుల పనిగంటలు పెంచి, ఉద్యోగాలు, జీతాలు తగ్గించి కార్మికుల్లో అశాంతికి కారణమవుతున్నాయన్నారు. కె కృష్ణమూర్తి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ విధానాలు వలన 5% ధనవంతుల దగ్గర 70% సంపద, 50% ప్రజల వద్ద కేవలం 3% సంపద ఉందన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపంచ బ్యాంక్ నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులకు 5 సం చెయ్యాల్సిన పే రివిజన్ ను అమలు చెయ్యడం లేదన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకాలు, రోజువారి జీతాలు అమలు ఉద్యోగుల శ్రమ దోపిడి మాత్రమే అన్నారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డి రాము మాట్లాడుతూ సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరుతుంటే కేంద్రం 2026 తరువాత పెన్షన్ రివిజన్ ఉండదని ఆర్థిక బిల్లు ద్వారా పార్లమెంట్ లో ఆమోదించుకోవడం దారుణ చర్య అన్నారు. షేక్ ఖాజా రహంతుల్లా మాట్లాడుతూ మే 20న జరిగే సార్వత్రిక సమ్మెలో అందరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నరసింహం, బ్రహ్మయ్య, మల్లికార్జున్, బాలకృష్ణ, ఋష్యేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు మిషన్ శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

**కొమరోలు లో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించిన ఎంపీడీవో మస్తాన్ వలి.**

**మహిళలకు పలు సూచనలు సలహాలు ఇచ్చిన ఎంపీడీవో.**



**కొమరోలు పెన్ పవర్ మే 1**

రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసి ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని యువతులు, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి పేర్కొన్నారు. కొమరోలు లోని గ్రామ సచివాలయం 3 నూతన భవనంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఎంపీడీవో ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు .ఆ సందర్భంగా కుట్టుమిషన్ శిక్షణ పొందేందుకు వచ్చిన యువతులు, మహిళల హాజరు శాతాన్ని ఆయన పరిశీలించారు .ఆ సందర్భంగా యువతులు మహిళలకు ఆయన పలు సూచనలు సలహాలు ఇచ్చారు . యువతులు ,మహిళల అభివృద్ధికి ,వారి కుటుంబాలు ఆర్థికంగా సర్వతోముఖాభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. మూడు నెలల పాటు 50 సంవత్సరాల వయసులోపు మహిళలకు ఉచితంగా శిక్షణ ఇచ్చే ఏర్పాటు చేశారని ,75శాతం హాజరు తప్పనిసరిగా ఉండాలని, శిక్షణ పూర్తి కాగానే పరీక్ష నిర్వహించి ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్ తో పాటు 25 వేల రూపాయల విలువ చేసే కుట్టు మిషన్ ను ఉచితంగా అందించగలరని ఆయన తెలిపారు సర్టిఫికెట్ ఆధారంగా మహిళలు బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం పొందవచ్చు అని వివరించారు సక్రమంగా శిక్షణా కేంద్రానికి హాజరుకాని వారిని తొలగించి వారి స్థానంలో కొత్తవారికి అవకాశం కల్పిస్తామని ఆయన తెలిపారు. కావున మండలంలోని యువతులు మహిళలు ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి బాటలు వేసుకోవాలని ఆయన కోరారు .ఆ కార్యక్రమంలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఇంచార్జ్ శిరీష, శిక్షణ ఇస్తున్న శిక్షకురాలు చంద్రగిరి లక్ష్మి తదితర మహిళలు, యువకులు పాల్గొన్నారు.



# ఘనంగా మేడే వేడుకలు...



**పొన్నలూరు పెన్ పవర్ మే 1**

స్థానిక విద్యుత్ స్టేషన్ సమీపంలో గురువారం ఏపీ 1104 యూనియన్ విద్యుత్ కార్మిక సోదరులు, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కందుకూరి డివిజన్ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా జండా ఆవిష్కరించారు అనంతరం పలువురు మాట్లాడుతూప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయంలో మేమూ మనుషులమే, మా శక్తికి కూడా పరిమితులుంటాయి. ఈ చాకిరీ మేం చేయలేమని పని ముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడటం, చివరకు ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనం. 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి , ఇంకా ఎనిమిది గంటలు రిక్రీయేషన్ అన్నవి ఈ పోరాటం ద్వారా సాధించుకున్నారు. అని అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కే సిహెచ్ నాగయ్య, మరియు డి మనోహర్ కార్యదర్శి , కార్యవర్గ సభ్యులు వీ మనీష్ బాబు, ఏ రమణారెడ్డి, వై ఏకోనారాయణ, పి వెంకటేశ్వర్లు, డివి కిషోర్, జి సురేష్ తదితరులు పాల్గొన్నారు.